


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు 04


## రిజర్వేషన్స్ పై డైలామాలో నేతలు

**- అంచనాలు తలకిందులు - మొదటి శ్రేణి నాయకులు ఉక్కిరి బిక్కిరి - రాజకీయ భవితవ్యం తలకిందులు.**



2లో

## పంట సాగుకు సమృద్ధిగా యూరియా నిల్వలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చెన్నూర్,సెప్టెంబర్28,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూరు మండలం సుద్దాల గ్రామంలో గల ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి యామిని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి ఆకస్మికంగా సందర్శించి యూరియా నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ, సంబంధిత శాఖల సమన్వయంతో జిల్లాలోని రైతులందరికీ పంట సాగుకు అవసరమైన యూరియా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, సాగుకు అవసరమైన యూరియా తీసుకొని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ముందస్తు సాగుకు, అవసరానికి మించి యూరియా తీసుకోకూడదని, యూరియా పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాగు చేస్తున్న రైతులకు సమయానుసారంగా యూరియా అందించడం జరుగుతుందని, ఈ మేరకు రైతులు సహకరించాలని తెలిపారు. ( మిగితా..2లో )

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలి

**- ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



**జన్నారం, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయదంకా మోగించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం జన్నారం మండలం మందపల్లి ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బొజ్జు పటేల్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనని, ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకొని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గ్రూపు తగాదాలను విడనాడి కలసికట్టుగా పనిచేస్తే మెజారిటీ స్థానాలు కాంగ్రెస్సే కైవసం చేసుకుంటుందని అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ మెజారిటీ స్థానాలను గెలిపించుకునే విధంగా మండల కాంగ్రెస్ నాయకులు పట్టుదలతో పని చేయాలన్నారు. అనంతరం బాదం పెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దర్శించుకున్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, జిల్లా మండల నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, నందు నాయక్, అల్లం వెంకట్రాజం, రియాజుద్దీన్, దుమాల్ల రమేష్, టేకుమట్ల పంకజ, మామిడిపల్లి ఇందయ్య, కమలాకర్ రావు, ముత్యం రాజన్న, ముత్యం సతీష్, సుధాకర్ నాయక్, కానుగంటి రాజన్న, కంప సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



2లో

## అడుగడుగున అమ్మవారికి జననీరాజనం

**- గంగా నీళ్ల జాతరకు పోటెత్తిన జన సంద్రం**



**సారంగాపూర్,సెప్టెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన అడెల్లి పోచమ్మ అమ్మవారి గంగా నీళ్ల జాతర వైభావోపేతంగా కొనసాగింది.శనివారం ఉదయం నుండి ప్రారంభమైన గంగనీళ్ల జాతరలో అడుగడుగునా అమ్మవారికి జననీరాజనాలు పలుకుతూ,అమ్మవారి ఆభరణాలు తాకేందుకు పోటీపడ్డారు.ఆదివారం ఉదయం అమ్మవారి ఆభరణాలకు జలాభిషేకం చేసి,ప్రత్యేక పూజాధి కార్యక్రమాలు నిర్వహించి సాంగ్వి గ్రామం నుంచి అశేష జన వాహిని నడుమ ఊరేగింపుగా ఆలయ పూజారులు అమ్మవారి ఆభరణాలను తీసుకువచ్చారు.దిలావర్పూర్ మండల కేంద్రంలో అమ్మవారి ఆభరణాలను తాకెందుకు జనాలు పోటెత్తారు. మండలంలోని వంజర్ మహాలక్ష్మి ఆలయం వద్ద అశేష జనవాహిని అమ్మవారికి భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి ఆభరణాలను భారీ బందోబస్తు నడుమ వంజర్ శివరాం నుండి యాకర్ పల్లి వద్ద వాగు దాటించారు.యాకర్ పల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిళ ఏఎస్పీ, రాజేష్ మీనా అమ్మవారి ఆభరణాలను దర్శించుకొని తలపై ఎత్తుకొని మోశారు.సారంగాపూర్ మండల కేంద్రం వరకు అమ్మవారి ఆభరణాలు చేరుకోవడానికి సాయంత్రం ఆరు దాటినప్పటికీ దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో వేచి ఉండి దర్శించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పి రాజేష్ మీనా ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.అమ్మవారి ఆభరణాలు ఆలయానికి చేరుకున్న తర్వాత ప్రత్యేకంగా తీసుకొచ్చిన గంగాజలాన్ని అమ్మవారి కోనేరు నీటి తో కలిపి జాలాభిషేకం నిర్వహించిన అనంతరం ఆభరణాలను అమ్మవారికి అలంకరించడంతో రెండు రోజులపాటు కొనసాగిన గంగనీళ్ల జాతర విజయవంతంగా ముగిసింది.





www.suryaa.com
సోమవారం 29 సెప్టెంబర్ 2025

# పంట సాగుకు సమృద్ధిగా యూరియా నిల్వలు ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...



అంతకుముందు చెన్నూరు మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సర్వే ల్యాండ్ ఎ.డి. శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ప్రభుత్వం త్వరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు ఇతర సంబంధిత ఎన్నికల అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు శిక్షణలో అందించిన అంశాలను నేర్చుకుని ఎన్నికల నిర్వహణలో ఖచ్చితంగా వ్యవహరించాలని, ప్రక్రియ నిర్వహణలో అనుమానాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్స్ పై డైలామాలో నేతలు..

**- అంచనాలు తలకిందులు...**

**- మొదటి శ్రేణి నాయకులు ఉక్కిరి బిక్కిరి.**

**- రాజకీయ భవితవ్యం తలకిందులు.**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

సర్పంచు, ఎంపీటీసీ, జ్జడ్పిటీసీ స్థానాల్లో ప్రకటించిన రిజర్వేషన్లపై రాజకీయ నాయకులు మల్ల గుల్లాలు పడుతున్నారు. తాము ఈసారి ఎంపీపీ లేదా జడ్పిటిసి స్థానాల్లో పోటీచేసి గెలిచి తీరుతామని నిన్నటి వరకు రంకెలు వేసిన నాయకులకు ఈ రిజర్వేషన్లు పొసగడం లేదనే చర్చ సాగుతోంది. గెలవడమే కాదు చివరి అంకంలో జడ్పీ చైర్మన్ పదవులు చేపడతామని భావించిన నాయకుల భవిష్యత్ ను రిజర్వేషన్లు ఉక్కిరిబిక్కిరి చేశాయి. అంతేకాదు ఆయా మండలాల్లో జడ్పిటిసి ఎంపీపీ స్థానాల రిజర్వేషండ్లు తారు మారై ఎస్సీలకు, బీసీలకు, మహిళలకు రిజర్వు కావడంతో మొదటి శ్రేణి నాయకులు రిజర్వేషన్ల ప్రకటనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు తెలుస్తోంది. జీడ్పి చైర్మెన్ పదవి సైతం ఈసారి బీసి మహిళలకు కేటాయించడం, గతంలో ఎస్సి మహిళలకు కేటాయించగా రెండు సార్లు రిజర్వేషన్లు అనుకూలించక పోవడంతో బెల్లంపల్లి నియోజకవర్గం కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు గట్టు మురలీధర్ రావు, కారుకూరి రామచందర్, ఎం. నర్సింగరావు, రవీందర్ రెడ్డి, రుద్ర బట్ల సంతోష్, సాలిగాం బానయ్య, రౌతు సత్తయ్య, దుర్గం గోపాల్, ముడి మడుగుల మహేందర్, కె. రాజయ్య లు వారు నివసిస్తున్న మండలాల్లో ఎంపీపీ, జీడ్పిటీసీ స్థానాల రిజర్వే రిజర్వేషన్లు అనుకూలించక పోవడంతో పక్క మండలాల వైపు చూస్తున్నారు. ఎన్నికల రణరంగం ఎలా జరుగుతుందో ఎవరు ప్రజా ప్రతి నిధులు అవుతారో లేక మొదటి శ్రేణి నాయకుల భవితవ్యం ఎన్నికలకు ముందే ప్రశ్నర్థకంగా మారడం సర్వత్ర చర్చ నియంసంగా మారింది.

## వాంకిడి మండల రిజర్వేషన్లపై దళిత సంఘాల ఆగ్రహం

**వాంకిడి, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన మండల జడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వేషన్లు సక్రమంగా అమలు కాలేదని, ఎస్సీ వర్గానికి మరోసారి అన్యాయం జరిగిందని



దళిత సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అంబేడ్కర్ సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, సిద్దార్థ యువజన సంఘం నాయకులు ఈ అంశంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.నాయకులు మాట్లాడుతూ, 1972లో వాంకిడి పంచాయతీ సమితి ఏర్పడ్డప్పటి నుండి ఇప్పటి వరకు 40 ఏళ్లలో ఎస్సీ వర్గానికి ఒక్కసారైనా మండల స్థాయి పదవులు రాకపోవడం తీవ్రమైన వివక్ష అని ఆక్షేపించారు. అప్పుడు తీర్యాని, కెరమెరి, వాంకిడి మండలాలుగా ఉన్నప్పుడు అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు అధ్యక్షులుగా ఉన్నారని, అనంతరం మండలాలుగా మారిన తర్వాత కూడా ఎంపీపీ, జడ్పీటీసీ పోస్టులు వరుసగా ఎస్టీ, బీసీ, జనరల్ వర్గాలకు మాత్రమే కేటాయించబడుతున్నాయని తెలిపారు.ఈసారి రొటేషన్ పద్ధతిలో ఎస్సీ వర్గానికి అవకాశం లభిస్తుందని ఆశించినప్పటికీ, ప్రకటించిన రిజర్వేషన్లలో మరోసారి నిరాశ తప్పలేదని పేర్కొన్నారు. స్థానిక కిందిస్థాయి అధికారులు తమ స్వార్థపూరిత నివేదికలను ఉన్నతాధికారులకు పంపడం వల్లే ఎస్సీ వర్గం తరచూ అన్యాయం ఎదుర్కొంటుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఈ రిజర్వేషన్లను పునఃసమీక్షించకపోతే కోర్టు మార్గాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, సిద్దార్థ యువజన సంఘం నాయకులు దుర్గం ప్రశాంత్, ప్రతాప్ రామ్ టికె, డోంగ్రి రమేష్, నాగసేన్ ఉప్రే, దుర్గం మనోజ్, వెంకటి జాడే, కొయ్యల మహేష్, కొబ్రగడే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్ లభిస్తుంది

**- కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి**

**ఆడే గజేందర్**

**బోథ్,సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. భగత్‌సింగ్ జయంతిని



పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 650 మంది విద్యార్థులకు డ్రాయింగ్,వ్యాసరచన,గణితం,సామాజిక శాస్త్రం వంటి విభాగాల్లో పోటీలను నిర్వహించారు. అందులో ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులకు స్కాలర్షిప్,మెమొంటోల ప్రదానోత్సవం ఆదివారం బోథ్ మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆడే గజేందర్ హాజరై టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను స్కాలర్షిప్, మెమోంటోలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ వంటి మహానుభావుల త్యాగాలను చిన్న వయస్సులోనే తెలుసుకోవడం చాల అవసరమన్నారు. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, దేశభక్తిని కూడా నేర్చుకుంటారని తెలిపారు. అనంతరం విద్యావేత్త రమణ గౌడ్ గొడిసెల మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుండే లక్ష్యాన్ని విధించుకొని కష్టపడి చదవలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ బోథ్ మండల అధ్యక్షులు మున్సిఫ్, నరేష్, సంతోష్,వెంకటరమణ, ముక్రం, సీపీఐ నాయకులు గోవర్ధన్, దాసు, గోదావరి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గోదావరి వరద నీటిమట్టాన్ని**

# ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**


మంచిర్యాల,సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలో కురుస్తున్న వర్షాలు, ఎగువ ప్రాంతాల నుండి చేరుతున్న వరదనీటి కారణంగా గోదావరి నది తీరంలో నీటిమట్టం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో గల గోదావరి నది తీరంలో వరదనీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాలతో కడెం, ఎస్. ఆర్. ఎస్. పి. ప్రాజెక్టుల నుండి వరద నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేసినందున శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి వరద నీటిని విడుదల చేయడం జరిగిందని, ఈ నేపథ్యంలో గోదావరి నదిలో చేరుతున్న వరదనీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోదావరి నది వద్ద మున్సిపల్, పోలీస్ శాఖల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎవరు నదీ తీరానికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుగినెపల్లి గ్రామపంచాయతీని బీసీ లకు రిజర్వు చేయడం సరికాదు

**- ఎస్సి లకు కేటాయించేలా చూడాలని ఎమ్మెల్యే కు స్థానికుల వినతి.**

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి మండలంలోని దుగినపల్లి గ్రామపంచాయతీని ఎన్నికల అధికారులు బీసీ మహిళకు రిజర్వ్ చేయడాన్ని రద్దు చేసేలా తగు చర్యలు తీసు కోవాలని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ను కోరారు. ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను స్థానిక క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జుమ్మిడి బాణయ్య మాట్లాడారు. గ్రామ పంచాయతీలో మొత్తం 493 మంది ఓటర్లు ఉన్నారని విరిలో 99.8 శాతం మంది ఎస్సి ఓటర్లు ఉండగా ఈ గ్రామ పంచాయతీని ఎన్నికల అధికారులు ఇద్దరు కేవలం ఇద్దరే బీసీ మహిళ ఓటర్లు ఉన్నారని ఎమ్మెల్యే కు వినతి పత్రం ద్వారా వివరించినట్లు తెలిపారు. ఒక్క శాతం కుడా జనాభా లేనప్పుడు అధికారులు బీసి మహిళకు ఎలా రిజర్వ్ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ తగు న్యాయం చేసేలా ఎమ్మెల్యే కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కాసిపాక రాజం, ఎస్. శ్రీనివాస్, ఎస్. కృష్ణ, ఆర్. పోశం తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి

**భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**కడెం, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో గల రాజ రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రభుత్వం 30 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో ఆదివారం ఖానాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కళ్యాణ మండప నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం దుర్గ మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్, నాయకులు ఆకుల లచ్చన్న , ముస్కు రాజు, గోస్కుల మల్లేష్, బొంగు గంగన్న, శ్రీనివాస్ రెడ్డి, మాదాసు రాజేందర్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## పి సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**జన్నారం, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలో గల రాంనగర్ కాలనీలోని మహిళలకు పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలను ఆదివారం సాయంత్రం అందజేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఆ కాలనీ లోని 25



మంది మహిళలకు చీరలను పంపిణీ చేయడం జరిగిందని పిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతి పండగ సందర్భంగా ఏదో ఒక రకంగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోచిన సహాయాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికీ అనేక రకాల సహాయ సహకారాలు అందించడం జరిగిందని, ఆపదలో ఉన్న వారిని ఆర్థిక సహాయంతో పాటు మరో రకంగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చింతల సతీష్, సకినాల భూమేష్, గాజుల లింగన్న, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ లో ఘనంగా గంగనీళ్ల జాతర

**సోన్, సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్:**
మండలం లోని కడ్తాల్ గ్రామంలో ఆదివారం గంగనీళ్ల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం దేగాం గ్రామానికి చెందిన పోచమ్మ తల్లి ఆభరణాలకు శనివారం సాయంత్రం



గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఆదివారం తెల్లవారుజామున సోన్ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆభరణాలను శుద్ధి చేశారు. అనంతరం గ్రామస్తులు పాదయాత్రగా గ్రామానికి చేరుకున్నారు. మహిళలు మంగళ హారతులు, బాజాభజంత్రీలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్థులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు పండాలని, పిల్లాపాపలను చల్లగా చూడాలని వేడుకున్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీడీసీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దసరా గాంధీజయంతి ఒకే రోజు జరుపుకోలేం

### రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం 3వ తేదికీ దసరా సెలవు మార్చాలి

### - యాదగిరి సత్తయ్య అధ్యక్షులు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే దసరా పండుగ, అలాగే గాంధీ జయంతి రోజున కార్మికులు ప్రజలు గొప్పగా జరుపుకోవడం ఆనవాయితీ ఈ సందర్భంలో రెండు ఒకే రోజు జరుపుకోవడం అసాధ్యమైనందున సమైక్యత, సమగ్రత కోసం దసరా పండుగ సెలవు దినాన్ని మార్చాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో కోరారు. దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపిన మహాత్ముడి జయంతి రోజు జీవహింసకు పాల్పడడం చట్ట విరుద్ధం అనేది మనందరికీ తెలిసిందే. దసరా పండుగను కార్మికులు, కుటుంబాలకు సంతోషంగా జరుపుకోవడం ఆనవాయితీ, మద్యం, మాంసం తినడం దాని గూర్చి మనందరికీ తెలిసిందే. సింగరేణి కార్మికులకు అక్టోబర్ 2న సెలవు ఇవ్వడం వలన కార్మికులు తల్లి మైసమ్మకు మేకలు, గొర్రెలను కోళ్లతో గనుల వద్ద ప్రతి వాడ మైసమ్మ ల వద్ద తల్లిమైసమ్మ కు మొక్కులు చెల్లించుకుని సింగరేణి కార్మికులను తల్లి సల్లంగా చూడలని మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. దసరా సెలవు దినాన్ని అక్టోబర్ 2 తారీకు నుండి అక్టోబర్ 3 లేదా, ఒకటో తారీకున ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. కోల్ ఇండియాలోని పలు బొగ్గు సంస్థలలో కూడా దసరా సెలవు దినం తేదీని మార్చారని కోరుతున్నాం. సింగరేణి కార్మికులు ఒకేరోజు రెండు పెయిడ్ హాలిడే ఉండటం వలన ఆర్థికంగా కూడా కార్మికులకు సెలవు వేతనంలో నష్టపోతున్నారు. దసరా గాంధీ జయంతి పండుగలను వేరుగా ప్రకటించాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ తరపున విజ్ఞప్తి చేసినారు. ఈ సమావేశంలో నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు, రాగం రాజేందర్ ఏరియా కార్యదర్శి, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ వద్ద ఉప్పొంగి ప్రవహిస్తున్న స్వర్ణానది

**సోన్, సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్:** మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి అధిక నీరు రావడంతో ప్రాజెక్టు యొక్క



అన్ని గేట్లు ఎత్తడంతో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. స్వర్ణ నదికి గోదావరి నీరు అడ్డుగా రావడంతో మండలంలోని మాదాపూర్ గ్రామం ప్రక్కనగల స్వర్ణ నది పొంగి ప్రవహిస్తుంది. నది పై గల బ్రిడ్జి పైకి నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. బ్రిడ్జి పై నుండి ఎవరు దాటకూడదని, దాటకుండా ఉండేందుకు పోలీస్ సిబ్బంది కాపలా కాస్తు విధులు నిర్వహించారు. నదిలో నీటి ప్రవాహం అధికంగా పెరగడంతో మాదాపూర్ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## స్వతంత్ర విప్లవ జ్వాల భగత్ సింగ్ జయంతి వేడుకలు

**మందమర్రి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ ముష్కరులను బెదిరించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ పాత విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాల ప్రాంతంలో మాజీ సైనికుడు, సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్, రాణి పివ్వాల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ పివ్వాల్, రాణి పివ్వాల్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల సమర్పించి నివాళులు అర్పించి, కేకే కట్ చేసి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు హెచ్ రవీందర్ పాల్గొని మాట్లాడుతూ మనసులను చంపగలరేమో కానీ వారి ఆశయాలను చంపలేరని చాటి చెప్పిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాలకే ప్రాణ త్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. భగత్ సింగ్ త్యాగాన్ని నేటి యువత తప్పక ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సరిహద్దుల్లో పోరాడిన ఆర్మీ సైనికుడు రాజేష్ పివ్వాల్ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ రచించిన పుస్తకాలు అద్భుతంగా ఉన్నాయని, అతనికున్న దేశభక్తిని అభినందిస్తూ రాజేష్ పివ్వాల్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ల రాజయ్య, దానపల్లి తిరుపతి, రామిరెడ్డి, లక్ష్మి దేవి, నక్క వెంకటస్వామి, కుమార స్వామి, కొమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల శోభయాత్ర

**ఖానాపూర్ టౌన్, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**
ఖానాపూర్ పట్టణం అశోక్ నగర్ లోని దుర్గా దేవి నవరాత్రులను భక్తి శ్రద్దలతో,అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. ఆదివారం దుర్గా దేవి కి బోనాలను సమర్పించారు.ఈ బోనాలను కాలనీ లోని ప్రధాన వీధుల గుండా



ఘనంగా ఊరేగించి,, శోభయత్ర ను నిర్వహించారు. ఇందులో కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

### నిద్రిస్తున్న వృద్ధురాలు మెడలో నుండి

## రెండు తులాల గొలుసు అపహరణ

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**
ఇంటి బయట నిద్రిస్తున్న వృద్ధురాలు మెడలో నుండి గుర్తు తెలియని వ్యక్తి 15 గ్రాముల బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన సంఘటన మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధిత



మహిళ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## గ్రూప్ 2 లో మెరిసిన జడి జ్యోతి

**కడెం, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
కడెం మండలంలోని బెల్లాల్ గ్రామానికి చెందిన జడి జ్యోతి గ్రూప్ 2 లో మంచి ర్యాంకు సాధించి మండల పంచాయతీ ఆఫీసర్ గెజిటెడ్ హోదా అధికారిగా జాబ్ సాధించడం జరిగింది. అంతకుముందు పలు ఉద్యోగాలు సాధించిన జ్యోతి నీ ఆదర్శంగా తీసుకుని , ప్రతి ఒక్కరు జీవితంలో ఎదగాలని గ్రామస్తులు అంటున్నారు . పెళ్లి తర్వాత పాప పుట్టి , భర్త తిరుపతి తోడుగా గ్రూప్ 2,3,4 లలో పలు ఉద్యోగాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది జడి జ్యోతి.



### అధికారుల తప్పిదంతో తారుమారైన

## గిరిజన గ్రామపంచాయతీలు

**నేరడిగొండ సెప్టెంబర్ 18. సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ లు తప్పుల తడకగా ఉందని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మండిపడ్డారు. మండలంలోని అధికారుల నిర్లక్ష్యం వలన సవర్గం, పీసర ఆరేపల్లి, గ్రామపంచాయతీలు గిరిజన



గ్రామాలు. ఈ గ్రామ పంచాయతీలలో పంచాయతి ఒక్క బీసీ కులానికి చెందిన కుటుంబం లేదు. 100% గిరిజనులు ఉన్న గ్రామాలు కానీ ఈ గ్రామ పంచాయతీలలో బీసీ రిజర్వేషన్ అభ్యర్థిగా ప్రకటించారు. ఎస్టీలు ఉన్న గ్రామానికి బీసీల సీట్లు ఎలా కేటాయించారని అధికారులపై గిరిజన నాయకులు మండిపడ్డారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు ఎంపీడీవోలు చేసిన లిస్టు, ఈ అధికారుల తప్పు తోటి మూడు గ్రామపంచాయతీల రిజర్వేషన్లు మారాయని అన్నారు. ఈ మూడు గ్రామ పంచాయతీల రిజర్వేషన్ మార్చకుంటే హైకోర్టులో పిటిషన్ వేస్తామని అధికారుల నిర్లక్ష్యతను ఎండగడదామని గిరిజన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సుభాష్, ఫుల్ సింగ్, పాండు, తదితరులు ఉన్నారు.


### స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను

## కల్పించడం ఒక చారిత్రత్మక విజయం

### - జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్

**నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం ఒక చారిత్రత్మక విజయమని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో





తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య సుదీర్ఘ పోరాట కృషి , అలాగే బీసీ సంఘాల దీర్ఘకాలిక ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రిజర్వేషన్లు రాజ్యాంగ, చట్ట, న్యాయ బద్ధమైనవని అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు ముఖ్యంగా రిజర్వేషన్లను వ్యతిరేకించే వర్గాలు కూడా ప్రజాస్వామ్య స్ఫూర్తిగా గౌరవించి, ఈ నిర్ణయానికి మద్దతు ఇవ్వాలని మనవి చేసారు.

## ప్రతి హిందువు హిందువుగా జీవించాలి

### - జిల్లా ప్రచారక్ నాగరాజ్

**కౌటాల సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా కౌటాలలో విజయదశమి ఉత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన దుర్గం జుంగాజి మాట్లాడుతూ హిందూ ధర్మంలో ఉన్న ధర్మ, అర్థ, కామ, మోక్షం అనే చతుర్విధ పురుషార్థాలు ఆచరించాలని ప్రసంగించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా వచ్చిన జిల్లా ప్రచారక్ శ్రీ నాగరాజు మాట్లాడుతూ విజయదశమి మన విజయానికి సూచికగా మరియు శక్తి స్వరూపిణి దుర్గామాత మహిషాసురుని సంహరించినది. ఈ విజయదశమి రోజే అని అదే విధంగా శ్రీరాముడు రావణున్ని సంహరించిన రోజు కూడా విజయదశమి రోజే అని, ఆర్ఎస్ఎస్ 1925లో నాగపూర్ లో స్థాపించిన రోజు కూడా ఈ విజయదశమి రోజునే, ఇప్పటికీ ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా హిందూ సమాజంలో మార్పు కోసం పంచ పరివర్తనయే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని, నాగరాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కౌటాల ఖండ కార్యవాహ ప్రబీర్ మండల్ చిప్ప మల్లయ్య ,ఉప్పుల వెంకటేష్, దత్తు పటేల్ ఎల్యూలే,వినోద్,వంశీ, రామచందర్ ,ధవళత్. స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు.



# విప్లవ సింహం భగత్ సింగ్ ఆశయ బాటలో నేటి యువత పయనించాలి

## - రాష్ట్రవ్యాప్తంగా భగత్ సింగ్ భవనాలను ఏర్పాటు చేయాలి.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి, ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఎఐఎఫ్డిఎస్, ఎఐఎఫ్డివై జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగ 118 వ జయంతి గణంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి, నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి, యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన, ప్రబోధించిన వీర కిశోరం, విప్లవ సింహం, యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరాన్ని మేల్కొలిపిందని, చైతన్యాన్ని రగిలించిందని, అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతోమంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని, ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని, కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని, అధికార మార్పు మాత్రమే జరిగిందని, తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం,దోపిడి పోలేదని, విద్య,వైద్యం ఉద్యోగం, దున్నేవానికి భూమి, గిట్టుబాటు ధరలు, ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి, అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు, బలహీన వర్గాలు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులు, రైతులు, వ్యవసాయ కూలీలు, అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు పడరాని పాట్లు పడుతున్నారని, బ్రతుకు బండి లాగలేకపోతున్నారని, అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని, పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్, ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణకార్యదర్శి ఆరెపల్లి రమేష్, తోగరి రాహుల్, సంజయ్, సునీత్ తదితరులు పాల్గొన్నారు



## జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆర్.బి.వి.ఆర్.ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆర్.బి.వి.ఆర్.ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ వేడుకలను సంస్కృతి, సంప్రదాయాలు







ప్రతిబింబించేలా ఆడంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సతీమణి కవిత రెడ్డి హాజరయ్యారు. ముందుగా బతుకమ్మను రంగురంగుల పూలతో పేర్చి ,కోలాటలు వేస్తూ.. బతుకమ్మ ఆడారు. దీంతో ఫంక్షన్ హాల్ ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి కవిత రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ సామూహిక జీవన విధానానికి ,ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ ఒక నిదర్శనమన్నారు. గౌరీ దేవి ఆశీస్సులతో అందరికీ మంచి ఆరోగ్యం సమకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వడ్డీ రాజేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారి దామోదర్ రెడ్డి, సభ్యులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## కోళ్ల పందాలు ఆడుతున్న వారిని పట్టుకున్న పోలీసులు

**భీమిని,సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్:** భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజారాం గ్రామంలో కోళ్ల పందాలు జరుగుతున్నాయి అని వచ్చిన నమ్మ దగిన సమాచారం మేరకు రాజారాం గ్రామ శివారులో వెళ్లి అక్కడ కోళ్ల పందాలు ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని భీమిని ఎస్ ఐ ఎం విజయ్ కుమార్ తెలిపినారు.నాయిని సాయి ,సిడం సురేష్,కోడిప శంకర్ అను ముగ్గురిని పట్టుకొని వారి దగ్గర నుండి రెండు కోడి పుంజులను ,1600/- రూపాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లి డించారు.పోలీస్ సిబ్బంది ప్రవీణ్ కుమార్,వినోద్ కుమార్,శ్రీనివాస్ వెంట ఉన్న రని ఎస్ఐ తెలిపినారు.



## దుర్గా మాతకు బోనాల సమర్పణ




**కడెం, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఘనంగా జరుగుతున్న దుర్గాదేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. గ్రామంలోని మహిళలు గ్రామ పుర వీధుల గుండా డప్పు చప్పుల మధ్యన ఊరేగింపుగా వెళ్లి దుర్గా దేవికి బోనాలను సమర్పించారు. అనంతరం మహిళలు దుర్గామాత మండపం వద్ద బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కంది శ్రీనివాస రెడ్డి

**బేల, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

బేల మండలములోని మసాల బీ గ్రామంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో ఆదివారం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.గ్రామస్తులతో కలిసి బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహ పరిచారు. అంతకు ముందు గ్రామానికి చెందిన పలు సమమ్యలపై చర్చించారు. ఏసమస్య వచ్చినా గ్రామస్తులకు తాను అండగా ఉంటానని కంది శ్రీనివాస రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్, మాజీ జడ్పీటీసీ రాందాస్, నాయకులు సామా రూపేష్ రెడ్డి, ఘన్శ్యామ్, ,సుదాం రెడ్డి, బండి సుదర్శన్,, రమేష్ పాటిల్, బొక్రె శంకర్,చంద్రకాంత్,ఈశ్వర్ దొటే తదితరులు పాల్గొన్నారు.



## జన్నారం మండల సర్పంచ్ రిజర్వేషన్ల జాబితా ఖరారు

**జన్నారం, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ రిజర్వేషన్లకు సంబంధించిన జాబితాను తయారు చేయడం జరిగిందని ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో ధర్మారం గ్రామ పంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ ఎస్టీ మహిళ అలాగే తిమ్మాపూర్ ఎస్టీ జనరల్, ఇంధన్ పల్లి ఎస్టీ జనరల్, కవ్వాల్ ఎస్టీ జనరల్, బంగారు తండా ఎస్టీ మహిళ, హాస్టల్ తండా ఎస్టీ జనరల్, మల్యాల్ ఎస్టీ మహిళ, లోత్రొరే ఎస్టీ జనరల్, సింగరాయపెట్ ఎస్టి మహిళకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మొర్రిగూడ ఎస్సీ మహిళ, రోటి గూడ ఎస్సీ జనరల్, మహమ్మదాబాద్ ఎస్సీ మహిళ, బాదంపల్లి ఎస్సీ మహిళ, తపాలాపూర్ ఎస్సీ జనరల్, దేవుని గూడా ఎస్సీ జనరల్ అలాగే లింగయ్య పల్లి బీసీ మహిళ, చింతలపల్లి బీసీ జనరల్, 9 గుడిసెల పల్లె బీసీ జనరల్, కలమడుగు బీసీ మహిళ, చింతగూడ బీసీ జనరల్, రేండ్లగూడ బీసీ మహిళ, జన్నారం బీసీ మహిళ, పొనకల్ బీసీ మహిళ, రాంపూర్ బీసీ జనరల్, కిష్టాపూర్ బీసీ జనరల్ అలాగే మురిమడుగు జనరల్ మహిళ, కొత్తపేట్ జనరల్ మహిళ, వెంకటాపూర్ జనరల్, కామన్ పల్లి జనరల్ లను కేటాయించడం జరిగిందని ఉమర్ షరీఫ్ తెలిపారు.



### 15 ఎంపీటీసీల రిజర్వేషన్ల జాబితా :

జన్నారం మండలంలోని 15 ఎంపీటీసీ ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లను సైతం ప్రకటించడం జరిగిందని ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంధన్ పల్లి ఎంపీటీసీ స్థానానికి ఎస్టీ మహిళ, మొర్రిగూడ ఎస్టీ జనరల్, అలాగే కవ్వాల్ ఎస్సీ జనరల్, లింగయ్య పల్లె ఎస్సీ మహిళ, దేవుని గూడా ఎస్సీ జనరల్, రోటి గూడ ఎస్సీ మహిళ, అదేవిధంగా తపాలాపూర్ బీసీ మహిళ, కలమడుగు బీసీ జనరల్, చింతగూడ బిసి మహిళ, పొనకల్ బీసీ జనరల్, జన్నారం బీసీ మహిళ, రేండ్లగూడ బీసీ జనరల్, అలాగే చింతలపల్లి జనరల్, మురిమడుగు మహిళా జనరల్, రాంపూర్ ఎంపీటీసీ స్థానాన్ని జనరల్ కు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు.

## దసరా సెలవు మార్పు, జూనియర్ అసిస్టెంట్ పరీక్షపై స్పందించాలి..సిఐటియూ నాయకులు

**మందమర్రి, సెప్టెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.** దసరా సెలవు మార్పుపై, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష పరీక్ష తారీఖుపై సింగరేణి యాజమాన్యం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఇప్పటివరకు స్పందించకపోవడం సరైన విధానం కాదని సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ లు మండిపడ్డారు. త్వరలో మందమర్రి ఏరియాలో జరగనున్న మహాసభల నేపథ్యంలో అన్ని పిట్ కమిటీలను నూతనంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమంలో భాగంగా ఆదివారం సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించిన కాసిపేట 2గని ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ లు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా గత 15 రోజుల ముందుగానే దసరా సెలవు మార్పు చేయాలని యాజమాన్యంకు విజ్ఞప్తి చేశామని, యాజమాన్యం చెల్లింపు తేదీని తెలియజేయకుండా లాభాలవాట సర్క్యులర్ ఇవ్వడం సరైనది కాదని, దీన్ని ఆసరా చేసుకుని గుర్తింపు ప్రాథమిక సంఘాలు శనివారం రోజు 27న చెల్లింపులు చేస్తున్నారని ప్రకటనలు చేసుకొని కార్మికుల ఖాతాల్లో డబ్బులు పడకపోవడంతో ఇప్పుడు కార్మికులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిస్తూ ఎద్దేవా చేశారు. లాభాలు ఎక్కువ వచ్చిన కార్మికులకు లాభాలు తక్కువ పంచిస్తున్న సంఘాలు గుర్తింపు సంఘం నిరసనలు తెలుపుతున్నామనడం ప్రాతినిధ్య సంఘం మా గొప్ప అని చెప్పుకోవడం సరైనది కాదన్నారు. ఇప్పటివరకు అన్ని కార్మిక సంఘాలు జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తారీఖుపై యాజమాన్యం స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్న కార్మిక సంఘాల విజ్ఞప్తులను పట్టించుకోకుండా మొండికి పోవడం సరైనది కాదని అన్నారు. దసరా సెలవు మార్పు, జూనియర్ అసిస్టెంట్ పరిక్షా తేదీ, మెడికల్ బోర్డ్ నిర్వహణపై గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు స్పందించి యాజమాన్యం దృష్టికి మరొక్కసారి తీసుకెళ్లాలని కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు కూడా స్పందించి కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికులు వారి కుటుంబాలతో దసరా పండుగను ఆనందంగా జరుపుకునేలా చూడాలని, ఇతర సమస్యల పరిష్కారం కోరకు పాటు పడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాసిపేట 2 గని సిఐటియు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

